ప్రజాశక్తి

శుక్రవారం 7 జూన్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎంపిల సమావేశానికి కేశినేని శివనాథ్ హాజరు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ టిడిపి ఎంపిగా గెలిచిన కేశినేని శివనాథ్ గురువారం టిడిపి అధినేత చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి అందుబాటులో వున్న ఎంపీలు హాజరు కాగా, మిగిలిన ఎంపిలు జూమ్ కాల్ ద్వారా పాల్గొన్నారు. ముందుగా చంద్రబాబు నాయుడు ఎంపిలుగా గెలిచిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలిచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో ఎగరొద్దని, ఈ విజయాన్ని సమాజ సేవకు వినియోగించాలని చెప్పారు. ఇక ఢిల్లీలో శుక్రవారం జరిగే ఎన్డీయే పక్ష ఎంపిల సమావేశానికి హాజరుకావాల్సి ఉండడంతో ఎంపి కేశినేని శివనాథ్ గురువారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

లోకేష్‌ను కలిసిన శివనాథ్

మంగళగిరి ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలిచిన నారా లోకేష్‌ను కేశినేని శివనాథ్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, తిరువూరు టిడిపి నాయకులు శావల దేవదత్తు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో లోకేష్‌ను కలిసి పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఢిల్లీలో బిజెపి పెద్దలను కలిసిన ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : మచిలీపట్నం జనసేన పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన వల్లభనేని బాలశౌరి గురువారం ఢిల్లీలో బిజెపి పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్డీఏ ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన ఓం బిర్లా, మాజీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నతమైన పదవులు రావాలని ఆకాంక్షించారు. అలాగే మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కొత్త ప్రభుత్వానికి సవాలుగా అతిసార నియంత్రణ

- మూడేళ్లుగా పలుప్రాంతాల్లో వ్యాధి విస్తరణ
- అటకెక్కిన ప్రణాళికలు

ఇటీవల విజయవాడ మొగల్రాజపురం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న బాధితురాలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

అతిసార నియంత్రణ కొత్త ప్రభుత్వానికి సవాలుగా నిలవనుంది. విజయవాడలో ప్రభుత్వం, విఎంసి అధికారుల నిర్లక్ష్యం కారణంగా అతిసార ప్రబలి తొమ్మిది మంది మృత్యువాత పడడం, వందల మంది అస్వస్థతకు గురికావడంతో తాగునీటి కలుషితంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. గతంలో కృష్ణాజిల్లాలోనూ పలుచోట్ల అతిసార ప్రబలింది. ఈ నేపథ్యంలో కొత్తగా అధికారం చేపట్టనున్న కూటమి ప్రభుత్వానికి అతిసార నియంత్రణ సవాలుగా మారనుంది.

కాలుష్య కేంద్రాలుగా కాల్వలు

2021లో కృష్ణాజిల్లా పామర్రు మండలం బలిపర్రులో, 2022లో గన్నవరం మండలం తెంపల్లి, 2023 గన్నవరంలోని చెంచుకాలనీ, దీనికి ముందు గుడివాడ బాపూజీ నగర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ అతిసార ప్రబలింది. తాజాగా ఇటీవల రాజధాని ప్రాంతంగా ఉన్న విజయవాడలోనూ ఈ వ్యాధివ్యాప్తి చెందింది. ఆయా ప్రాంతాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఎక్కడో ఒకచోట ఏటా ప్రజలు ప్రాణాలు పోతున్నా దాని నియంత్రణపై ప్రభుత్వాల చిత్తశుద్ధి కొరవడింది. అతిసార ప్రబలడానికి కలుషిత నీరే ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. పరిశుభ్రమైన నీటిని తాగడం ద్వారా అతిసారతోపాటు ఇతర సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం ప్రచారం చేస్తోంది. కానీ ఈ మాటలు ప్రచారానికే పరిమితమయ్యాయి. పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో తీవ్ర మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కృష్ణాజిల్లాలో 266 చెరువులను మంచినీటిని సరఫరా చేసే కాల్వలను పరిశీలించినప్పుడు తేటతెల్లం అవుతుంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుండి బందరు కాల్వ, ఏలూరు కాల్వ, రైవస్ కాల్వల ద్వారా చెరువులను నింపుతారు. కాల్వల నుంచి సరఫరా చేసే క్రమంలోనే నీరు కలుషితమవుతోంది. విజయవాడ నగరంలోని అనేక ప్రాంతాల వ్యర్థ జలాలతోపాటు మరుగు దొడ్ల వ్యర్థాలను శుద్ధి చేయకుండానే అవుట్లెట్ల ద్వారా ఈ కాల్వల్లోకి వదులుతున్నారు. ఈ కాల్వల నీటితోనే దిగువ ప్రాంతాలల్లోని తాగునీటి చెరువులను నింపుతున్నారు. ఈ చెరువుల్లోని నీటినే (మిగతా 2లో)

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

జి.గీతాబాయి, డిఎం అండ్ హెచ్‌ఒ, కృష్ణాజిల్లా

అతిసారతోపాటు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి బుధవారం 400కు నీటి నమూనాలు సేకరిస్తున్నాం. పరీక్షల్లో తేడా ఉంటే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నాం. ప్రజలు వ్యాధుల పట్ల అవగాహనతో ఉండాలి. అతిసార, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాచిచల్చార్చిన నీటిని తాగాలి.

విఎంసిపై టిడిపి గురి..!

- అధికార వైసిపి సభ్యులను పార్టీవైపు తిప్పుకునే యోచన
- 15,16 తేదీల్లో అధికారులతో కూటమి ఎంఎల్‌ఎల సమావేశం?

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్నికల ఫలితాలు వెలువడి రెండు రోజులు అయిందో లేదో అప్పుడే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (విఎంసి)ను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు ఎన్‌డిఎ కూటమి (టిడిపి, జనసేన, బిజెపి) ఎమ్మెల్యేలు తమదైన శైలిలో ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే నగర పరిధిలోఉన్న ముఖ్యమైన రాజకీయ, ఆర్థిక వనరులు, ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరీ ముఖ్యంగా విఎంసిపై పట్టు సాధించాలని, అన్ని రకాలుగా తమ గుప్పెట్లో పెట్టుకొని నడిపించాలని, అవసరమైతే రాష్ట్ర, కేంద్రస్థాయి పలుకుబడిని ఉపయోగించి స్థానికంగా తమ రాజకీయ పలుకుబడితో విఎంసిలో అన్ని రకాలుగా చక్రం తిప్పాలని యోచిస్తున్నట్లు విఎంసి వర్గాల్లో చర్చ నడుస్తోంది. నగరపాలక సంస్థలో అత్యంత ముఖ్యమైన స్థానాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్లలోని కార్పొరేటర్లకు, అధికారులు, ఉద్యోగుల మధ్య భారీ మొత్తంలో నడుస్తున్న ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాల మూలాలపై దెబ్బకొడితే చేసేది లేక అధికార వైసిపి సభ్యుల్లో అత్యధిక భాగం తమ వైపు తిప్పుకోవచ్చని, రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించవచ్చనే దిశగా నూతన ఎమ్మెల్యేలు వ్యూహరచన చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు నగర మేయర్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే ఇప్పటికే అధికారులకు, ఉద్యోగులకు ఈ విషయాన్ని చెప్పినట్లు సమాచారం. సిఎంగా చంద్రబాబు ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేసిన తరువాత 15, 16 తేదీల్లో విఎంసి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, దానిలో తమ ఆలోచనలను ఉద్భోద చేయాలని నూతన ఎమ్మెల్యేలు యోచిస్తున్నారు. విజయవాడ నగరానికి రాజకీయంగా, ఇతర అన్ని రకాలుగా ప్రాముఖ్యత కలిగిన గుండెకాయ లాంటి విఎంసి పాలనా వ్యవహారాలన్నీ తమ చెప్పుచేతుల్లోనే నడవాలనే దిశగా పలువురు నూతన ఎమ్మెల్యేలు అప్పుడే పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భారీ మొత్తంలో ఖర్చు చేసి ఈ ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తమకు విఎంసిపై పట్టు లేకపోతే లాభం ఏమిటనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. విజయవాడ నగరపాలక సంస్థలో అధికార వైసిపి 49 మంది, అలాగే ప్రధాన ప్రతిపక్షం టిడిపి 14 మంది, సిపిఎం తరుపున ఒకరు గడిచిన కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందారు. అయితే

మధ్యలోనే టిడిపికి చెందిన 45వ డివిజన్ కార్పొరేటర్ మాధురీ లావణ్య వైసిపిలో చేరారు. అలాగే ప్రస్తుతం జరిగిన ఎన్నికలకు ముందు విజయవాడ ఎంపిగా ఉన్న కేశినేని శ్రీనివాస్ (నాని) టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరిన క్రమంలోనే ఆయన కుమార్తె, టిడిపి కార్పొరేటర్ కేశినేని శ్వేత ఆ పార్టీకి, కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసిన తన తండ్రి బాటలోనే వైసిపిలో చేరారు. ప్రస్తుతం 12 మంది టిడిపి పక్షాన విఎంసిలో కార్పొరేటర్లు ఉన్నారు. నగరపాలక సంస్థలో అధికారపక్షమైన వైసిపి పాలకపక్షం సభ్యులకు, అధికారులు, ఉద్యోగుల మధ్య జరుగుతున్న పాలనాపరమైన అంశాలతో పాటు ఇతర అనేక వ్యవహారాలను కట్టడి చేసి స్తంభింప చేయకల్గితే పలువురు అధికారపక్షం సభ్యులను తమ వైపుకు తిప్పుకోవాలని యోచిస్తున్నారు. విఎంసిలో అధికార వైసిపి ఉన్నప్పటికీ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఉన్న తమ ప్రభుత్వాల పలుకుబడిని ఉపయోగించి, అధికారులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని అధికారపక్షం వైసిపి చేసే నిర్ణయాలకు విలువ లేకుండా చేసి ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా చేయాలని చూస్తున్నట్లు తెలిసింది. రానున్న కాలంలో విఎంసిలో అటు రాజకీయంగా ఎదుగుదలతో పాటు ఇతర అనేక అంశాల్లో పట్టు సాధించాలనే దిశగా కూటమి ఎమ్మెల్యేలు యోచిస్తున్నారు.

16న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ఈ నెల 16న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపిఎస్‌సి) నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2024కు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పరీక్షా కేంద్రాలున్న జిల్లాల కలెక్టర్లతో గురువారం యుపిఎస్‌సి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఎస్.డిల్లీరావు విజయవాడ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై యూపిఎస్‌సి అధికారులు మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం, అనంతపురం, తిరుపతితోపాటు విజయవాడలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో విజయవాడలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16న ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరగనుందని తెలిపారు. విజయవాడలోని 25 పరీక్షా కేంద్రాల్లో 11,112 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఎపిఎస్‌ఆర్‌టిసి, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. వీసీకి డిఆర్‌ఒ వి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

ముగిసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16వ తేదీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉందన్నారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి జిల్లాలో విజయవాడ పార్లమెంటు మరియు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నేటి సాయంత్రం నుండి నిలుపుదల చేస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు.

నగర బహిష్కరణను పొడిగింపు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, మత్తుపదార్థాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న నున్న పోలీస్ స్టేషన్ ఏరియాకు చెందిన కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి అలియాస్ నరసింహారెడ్డి అలియాస్ బారురెడ్డి నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన, నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగ జేస్తున్నందున వీరిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించినట్లు తెలిపారు. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించినట్లు తెలిపారు. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తి మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేస్తామని తెలిపారు.

వెలగపూడి రత్నశేఖరరావు వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ : అమరజీవి వెలగపూడి రత్నశేఖరరావు ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఎంసిపిఐ యు ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యాలయంలో వి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెలగపూడి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మర్రెడ్డి వేంకట రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వెలగపూడి రత్న శేఖరరావు ఎంసిపిఐ యు కృష్ణా జిల్లా కార్యదర్శిగా, ఏపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగానూ, కేంద్ర కమిటీ సభ్యులుగానూ, ముఖ్యంగా రైతు సంఘం బాధ్యతలు నిర్వహించారు. వెంట్రప్రగడ గ్రామానికి సర్పంచ్‌గా సేవలందించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులైన, ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి గొల్లపూడి ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు కలకోటి బసవయ్య పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వానికి సవాలుగా అతిసార నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)

సామాహిక రక్షిత నీటి పథకాలు 19, గ్రామీణ రక్షిత నీటి పథకాలు 901 ద్వారా సరఫరా చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మంది ఈ నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారు.

అటకెక్కిన ప్రణాళికలు

కృష్ణాజిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేసే కాల్వలు కాలుష్య కేంద్రాలుగా మారిపోవడాన్ని అధికార యంత్రాంగం ఎప్పుడో గుర్తించింది. ప్రమాదకర స్థాయిలో నీటిలో వ్యర్థాలు కలవడాన్ని గుర్తించి దీని నియంత్రణకు 2019లో అప్పటి జిల్లా కలెక్టర్ ఎమ్‌డి.ఇంతియాజ్ 'కృష్ణమ్మ శుద్ధి సేవ'లో అరు కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి విజయవాడ ప్రాంతంలో కాల్వల్లో పేరుకుపోయిన మురుగు తొలగించేందుకు ప్రయత్నించాయి. కాల్వల్లోకి అమర్చి ఉన్న వ్యర్థాల అవుట్లెట్లను తొలగించాలని నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం సైతం తాగునీటి సరఫరా కాల్వల ప్రక్షాళనకు ప్రణాళికలు రూపొందించింది. కానీ నిధులు మాత్రం కేటాయించలేదు. దీంతో పనులు, ప్రణాళికలు అటకెక్కాయి.

నాలుగు దశాబ్దాల ఆనవాయితీ!

●బందరు, పెడనల్లో గెలిచిన పార్టీకే రాష్ట్రంలో అధికారం

●టిడిపి ఆవిర్భావం నుంచి రెండు చోట్ల ఇదే పరిస్థితి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో ఓటర్ల నాడికి అనుగుణంగానే జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించడం ఆనవాయితీగా వస్తోంది. 1983 ఎన్నికల నుంచి బందరు, పెడన (పునర్విభజనకు ముందు మల్లేశ్వరం) నియోజకవర్గాల్లోనూ గెలుపొందిన పార్టీనే రాష్ట్రంలో అధికారంలో చేపట్టడుతోంది. ఈ రెండు నియోజకవర్గాల నాలుగు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. 1983, 1985ల్లో జరిగిన ఎన్నికల్లో బందరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బొర్రా వెంకటస్వామి, 1983లో టిడిపి మల్లేశ్వరం నియోజకవర్గ అభ్యర్థిగా అంకెం ప్రభాకరరావు, 1985లో కాగిత వెంకట్రావులు పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ రెండు సందర్భాల్లోనూ టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ బందరు నుంచి పేర్ని కృష్ణమూర్తి, మల్లేశ్వరం నుంచి బూరగడ్డ వేదవ్యాస్‌లు కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలుపొందారు. 1994, 1999ల్లో రాష్ట్రంలో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చింది. బందరులో ఆపార్టీ అభ్యర్థులుగా ఒకసారి అంబటి బ్రాహ్మణయ్య, మరోసారి నడకుదుటి నరసింహారావు విజయం సాధించారు. రెండు మల్లేశ్వరం నుంచి రెండు సార్లు వరుసగా కాగిత వెంకట్రావు గెలుపొందారు. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. బందరు నుంచి రెండు సార్లు పేర్ని వెంకట్రామయ్య(నాని), మల్లేశ్వరం నుంచి బూరగడ్డ వేదవ్యాస్ గెలుపొందారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో మల్లేశ్వరం పెడనగా నియోజకవర్గంగా మారింది. పెడన నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా జోగి రమేష్ గెలుపొందారు. 2014లో టిడిపి అధికారంలోకి రాగా తిరిగి ఈ రెండు నియోజకవర్గాల్లోనూ టిడిపి అభ్యర్థులుగా పోటీ చేసిన కొల్లు రవీంద్ర, కాగిత వెంకట్రావు గెలుపొందారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. బందరులో పేర్ని నాని, పెడనలో జోగి రమేష్ ఆపార్టీ నుంచి గెలుపొందారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బందరు నుంచి కొల్లు రవీంద్ర, పెడన నుంచి కాగిత కృష్ణప్రసాద్ టిడిపి నుంచి గెలుపొందారు. ఈ రెండు నియోజకవర్గాలు నాలుగు దశాబ్దాలు వరుసగా రాష్ట్రంలో ఓటరు నాడికి అనుగుణంగా ఫలితాలు రావడం చర్చనీయాంశమైంది.

ఎన్నికల నిర్వహణలో అధికారుల కృషి అభినందనీయం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లాలో సాధారణ ఎన్నికలు–2024 ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. సీఈవో కార్యాలయానికి వివిధ ఫారాలతో అందించాల్సిన నివేదికలపై సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు వీటి సన్నద్ధత కార్యకలాపాల్లో రిటర్నింగ్ , సహాయ రిటర్నింగ్, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో అంకితభావం, నిబద్ధతతో వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా ఎన్నికల పరిశీలకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గర నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, స్వ్యాడ్‌లు, సెక్టార్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

కలెక్టర్‌ను సత్కరించిన సర్వోదయ ట్రస్ట్

అత్యంత పారదర్శకతతో జవాబుదారీతనంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావును సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గర నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలోనూ కలెక్టర్ డిల్లీరావు ప్రశంసాపూర్వక విధులు నిర్వహించినట్లు ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్టు సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు మొత్సూరి వెంకటేశ్వరరావు, వేమూరి బాబూరావు పేర్కొన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి, జి.వెంకటేశ్వర్లు, ఇ.కిరణ్మయి తదితరులు ఉన్నారు.

చదరంగం, క్యారమ్స్, క్రాఫ్ట్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుచున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం చదరంగం , క్యారమ్, క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. చదరంగం శిక్షకులు ప్రవీణ్, గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్–2 శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా గురువారం విద్యార్థులకు పుస్తక పఠనంలో శిక్షణ ఇచ్చారు. కథలు చదివించి చెప్పించారు. అనంతరం రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి. సుబ్బన్న గణితంలో శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు జనరల్ క్విజ్, డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ జనరల్ క్విజ్ వలన విద్యార్థులకు కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి కె. కనకదుర్గ దేవి గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేస్తారు.

మహారాజశ్రీ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి, నందిగామ వారి కోర్టు లో

O.S.NO. 2/2024

సూర్యదేవర చలమయ్య .... వాది

మారం కామేశ్వరరావు వగైరాలు ... ప్రతివాదులు

మారం కామేశ్వరరావు తండ్రి కృష్ణ మూర్తి D/o 23-226, నెహ్రూనగర్, నందిగామ, NTR జిల్లా, AP 521185

పై నెంబర్ గల మీరు 1వ ప్రతివాది గా అయిఉన్నారు శ్రీ పై కోర్ట్ వారి నుండి దావా సమనులు ఎన్ని పర్యాయములు పంపి నను మీరు బుద్ధి పూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు, అందు వలన శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము ఈ దావా తేదీ 18-06-2024 న వాయిదా అయి ఉన్నదని ఈ ప్రకటన ద్వారా తెలుపటమైనది. సదరు వాయిదారోజున ఉదయం గం 10-30 ని లకు శ్రీ కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని వకీల్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచ వలయును. లేనిచో ఈ దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ పరచటమైనది .

వాయిదా తేదీ :18-06-2024

నాగ ఫణీంద్ర
వాది తరపు న్యాయవాది.

Notice
IN THE COURT OF THE V ADDL. DIST. AND SESSIONS JUDGE:: GUNTUR
Crl.Appeal No.49/2024

Between:
Shaik Mallika Sulthan ... Appellant
And
Shaik Zakeer Hussain and Others ... Respondents

To,
R-1: Shaik Zakeer Hussain S/o. Ibrahim, R/o. Door No.39-2-5-1, Pitchaiah Street, Labbipet, Vijayawada, Krishna Dist.
R-2: Mohammad Nasreen Sulthana W/o. Mohammad Nayeem, R/o. Door NO.40-1-170/A, Hussain Street, Labbipet, Vijayawada, Krishna Dist.

పై నెంబరు క్రిమినల్ అప్పీలు పిటీషనులో 1& 2 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి అనేక పర్యాయాలు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయనైనది శ్రీ కోర్టు వారు ది.28-06-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

వాయిదా తేది.28-06-2024

కొండవీటి శ్రీనివాసరావు,
అప్పీలెంటు తరపు న్యాయవాది,
గుంటూరు, సెల్:9440445087

పేరు మార్పు

నేను కె. మధు, S/o. కోనేరు సాంబశివ రావు, నివాసం, డి.నెం:14-152/1, ప్రభు నగర్, చర్చి దగ్గర, పెనమలూరు మండలం, పోరంకి, కృష్ణాజిల్లా, ధున్సేరి ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ (M/s.Dhunseri Investments Ltd. Formerly known as Plenty Valley Timber & Coffee Ltd). లో నాకు 37 షేర్లు ఉన్నవి, Distintive nos (5960685 నుండి 5960721) వరకు ఉన్నవి. Folio No:K00317. వరకు ఉన్నవి. డాక్యుమెంట్స్ లో నా పేరు కె.మధు (K.MADHU) అని తప్పు గా నామోదు చేయబడ్డది. **మధు కోనేరు (MADHU KONERU),** మరియు, **K.మధు (K.MADHU)** రెండు పేర్లు నాకు సంబంధించినవి, నేటి నుండి నాపేరును **మధు కోనేరు (MADHU KONERU, S/o. KONERU SAMBASIVA RAO)** గా పిలవబడును.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

GWOP No. 22/2024
(In the matter of permission to alienate minor's property by name Burugula Santhoshi Sri Vyshnavi)

పిటీషన్ :
బూరుగుల శ్రీదేవి .... పిటీషనర్
మరియు
నిల్ .... రెస్పాండెంట్

పై నెంబర్ GWOP లో మైనరైన బూరుగుల సంతోషి శ్రీ వైష్ణవి గారి వాటాకు వచ్చిన దిగువ షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు అనుమతి ఇప్పించవలసినదిగా తల్లి మరియు కో ఓనర్ మరియు గార్డియన్ అయిన బూరుగుల శ్రీదేవి గారు ఈ పిటీషన్ దాఖలు చేయగా సదరు వారికి పర్మిషన్ ఇవ్వటం గురించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ది. 28-6-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై తమకు గల అభ్యంతరములు తెలుపుకొన వలెను. ఎటువంటి అభ్యంతరములు రాని యెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-6-2024

షెడ్యూలు

A Home property in an extent of 133-33 Sq. yards on the north side out of the total 400 Sq. yards bearing Municipal Ward No.1 (Old), 26 (Present), Revenue ward No.1, Block No.1, NTS No. 10, Plot No.15, Asst. No. 646d/89 (old), 7210 (new), 1073003608 (present), D.No. 1-3/21-27, Situated in Kamakoti Nagar area, Hema Gas Company Road, Vidyadharapuram, Vijayawada within the limits of Vijayawada District Registrar and being bounded by :
East : Plot No.16,
South : Property of Burugula Satyanarana
West : Plot No.14, Which is property of Pola Rama krishna,
North : Municipal Road,
With in the above said boundaries an extent of 133-33, Sq. yards of House property on the north side fo total extent of 400 Sq. yards with all easemently rights.

Ch.Damodara Rao,
Advocate for Petitioners,
Vijayawada-1.
Ph : 9393999545.

బుద్ధప్రసాద్‌కు పలువురు అభినందనలు

బుద్ధప్రసాద్‌ను అభినందిస్తున్న కొనకళ్ల జగన్నాధరావు, తదితరులు

బుద్ధప్రసాద్‌ను కలిసిన పంచాయతీరాజ్ ఉద్యోగులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్ధి మండలి బుద్ధ ప్రసాద్ అత్యధిక వాట్ల మెజార్టీతో విజయం సాధించడంతో ఆయనను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు(పుల్లయ్య), మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అభినందించారు. గురువారం అవనిగడ్డలో బుద్ధ ప్రసాద్‌ను కలసి పూలదండలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రాం, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్, లుక్కా పిచ్చయ్య, జనసేన నాయకులు గుడివాక శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాదుకు పంచాయతీరాజ్ ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి మండలి బుద్ధప్రసాద్‌ను చల్లపల్లి మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది సత్కరిం చారు. గురువారం అవనిగడ్డలో బుద్ధప్రసాద్ చల్లపల్లి మండల ఈఓపీఆర్అండ్ఆర్డీ బూరేపల్లి అశోక్, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, చల్లపల్లి పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, యార్లగడ్డ పంచాయతీ ఈఓ కొండవీటి చంద్ర హరీష్, మండల పరిషత్ టైపిస్ట్ ప్రసాద్, శానిటరీ ఇన్స్ పెక్టర్ కలతోటి సుధాకర్, లక్ష్మీపురం శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీరంగం, మీసాల సురేష్ సత్కరించారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

వెనిగండ్ల గెలుపుతో సంబరాలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 30వ వార్డులోని ధనియాలపేటలో గురువారం టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెనిగండ్ల రాముకు వార్డు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ. రాష్ట్ర పెరిక సాధికార సభ్యులు రామదేని వేణుబాబు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, రెడ్డి షణ్ముఖం, వార్డు సభ్యులు టెక్కలి నాగరాజు, అమ్మిరెడ్డి శివయ్య, వీర్లంక సూరిబాబు, చండిక హరిబాబు, ఆంజనేయులు, దుర్గారావు, వెంకటేశ్వరరావు, లావణ్య, శారద, లీల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చండ్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి

రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- చల్లపల్లి : ఆదర్శ కమ్యూనిస్టు నాయకులు చండ్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ అన్నారు. చండ్ర రాజేశ్వరరావు110వ జయంతి స్ధానిక చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో అయన జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సురేంద్ర నాధ్ బెనర్జీ మాట్లాడుతూ సంపన్న కుటుంబంలో పుట్టి సాదా సీదా జీవితం గడిపిన రాజేశ్వరరావు రైతాంగానికి , పేద ప్రజలకు ఆపద్బాంధవుడిలా సేవలందిం చారన్నారు. ఆంధ్ర రాష్టంలోనేకాకుండా దేశ నలు మూలల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి ఈప్రాంతం వాడు కావడం ఈప్రాంత ప్రజకు గర్వ కారణం అన్నారు. తొలుత రాజేశ్వరరావు చిత్ర పటానికి ఆయన మను మడు పరుచూరి రామ కోటేశ్వరరావు (రాము) పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్య క్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు, సిపిఐ నాయుకులు మల్లుపెద్ది బోసు, కొర్రపాటి ముఖర్జీ,కొడాటి నాగయ్య,సిద్దాబత్తుల వాసు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి, కంఠంనేని జోత్స్నా దేవి లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : దినపత్రిక చదవడం ద్వారా ప్రపంచ జ్ఞానం లబిస్తుందని ఉంగుటూరు గ్రంథాలయ శాఖాధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్ అన్నారు. గ్రంథాలయ సంస్థ నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం మండల కేంద్రం లోని గ్రంథాల యంలో పిల్లలకు పత్రిక పఠనం, కథలు చెప్పడం, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దినపత్రికలలో ప్రచురించిన కథనాలు నిత్యం చదవడం ద్వారా ఎక్కడ ఏమి జరుగుతుందో మనకు అర్థమవుతోర్దని, తద్వారా ప్రపంచ దేశాలకు సంబంధించిన అన్ని విషయాలు మనకు అర్థమవుతా యన్నారు. అలాగే మనం చదివి అర్థం చేసుకున్న విషయాన్ని ఇతరులకు చెప్పడం ద్వారా మనకు ఎప్పటికీ గుర్తుండిపోయే అవకాశం ఉంటుందన్నారు. అందుకే మనకు తెలిసిన ప్రతి విషయాన్ని పలువురితో పంచుకోవడం అలవరుచుకోవాలని వివరించారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక రాజేంద్రనగర్‌లోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. గురు వారం యార్లగడ్డ సరోజినిదేవి, సాహితి స్రవంతి నిర్వహకుడు లంకా సురేంద్రలు విద్యార్థులు తల్లిదండ్రు లను, గురువులను ఎలా గౌరవించాలి అనే విషయాన్ని తెలియజేశారు. అనంతరం పలు కథలపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి.శాంతి, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ)** : వేసవిలో విజ్ఞాన శిబిరంలో భాగంగా మొవ్వ గ్రంథాల యంలో గురువారం విద్యార్ధి విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్, కాంపిటేషన్ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ శాఖాధికారిణి టి కష్ణకుమారి తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఏడవ తేదీ శుక్రవారం గ్రంథాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు కష్ణకుమారి తెలిపారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద గురువారం వేసవి విజ్ఞానం శిబిరంలో భాగంగా విద్యార్థులకు మొక్కల ఆవశ్యకత గురించి జి.దేవి వివరించారు. ప్రతి చిన్నారి మొక్కలు నాటి వాటి పెరుగుదలకు కషి చేయాలని అన్నారు. గ్రంథాలయావరణంలో విద్యార్థులచే మొక్కలు నాటిం చారు. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాల అధికారి టి వాణి తెలిపారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు చివరి రోజైన శుక్రవారం బహుమతుల ప్రధాన కార్యక్రమం జరుగునని తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ విభాగాలలో శిక్షణను ఇచ్చారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రలేఖనం, పేపర్తో క్రాఫ్ట్ వర్క్ తదితర అంశాలలో శిక్షణ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు సిహెచ్ అయ్యప్ప, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, ఎం శేషగిరిరావు పాల్గొని విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అవనిగడ్డలో...

గుడ్లవల్లేరులో...

ఉంగుటూరులో...

గుడివాడలో...

మొవ్వలో...

తగలబడిన పుస్తకాలు

ఎదురుమొండి పాఠశాలలో పుస్తకాలు దగ్ధం

ప్రజాశక్తి-కోడూరు : మే 24వ తారీఖు సాయంత్రం నాగాయలంక మండలం ఎదురుమొండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గదిలో కొంతమంది పిల్లలు ఆకతాయిగా పుస్తకాలకు పెట్రోల్ పోసి నిప్పట్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం ఎదురుమొండి గ్రామంలో కొంతమంది పెద్దలు మద్యం వ్యాపారాన్ని అభివద్ధి చేసే క్రమంలో చిన్నపిల్లలకు కూల్ డ్రింక్‌లో మద్యం కలిపి అలవాటు చేస్తున్నాని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మద్యం తాగిన చిన్నారులు ఏం చేయాలో అర్థం కాక గ్రామంలో ఆకతాయి పనులకు పాల్పడు తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో ఉన్న పుస్తకాలకు నిప్పంటిం చిన సంఘటనపై గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు మండల విద్యాధికారి రామదాసుకు సమాచార అందించారు. పాఠశాలలో పుస్తకాలు తగలబెట్టడం ఇది మూడోసారి. దీనికి కారణం గ్రామంలోని కొంతమంది రాజకీయ నాయకులు రాజకీయ ప్రతాపాన్ని పాఠశాలపై చూపించడానికి విద్యార్థులను ఎరగ వాడుకుంటున్నారని సమాచారం. ఈ సంఘటనపై రామదాసు ను వివరణ కోరగా జరిగిన సంఘటనపై పోలీస్ అధికారికి ఉన్నత విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.. దీనిపై పోలీసు శాఖ వారు 15 రోజులైనా కూడా సమాచారం అందించకపోవడం శోచనీయం అన్నారు.

ముడా చైర్మన్ పదవికి నాగలక్ష్మి రాజీనామా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) ఛైర్మన్ పదవికి బొర్రా వెంకట కనకదుర్గ నాగలక్ష్మి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని ముడా వైస్ చైర్మన్ పి.వెంకటరమణ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసీపీ ఓటమితో ఆమె ముడా ఛైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కాగా వైసీపీ ప్రభు త్వంలో ఆమె రెండు పర్యాయాలుగా ముడా ఛైర్మన్ వ్యవహరిస్తూ వచ్చారు.

వర్ల కుమార్ రాజాకు అభినందనలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో గెలవడంతో పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన వర్ల కుమార్‌రాజాను పమిడిముక్కల మండలంలోని టిడిపి నాయకులు వెళ్లి కలిసి అభినందనలు తెలిపారు. గురువారం పమిడిముక్కల మండలంలోని మాజీ జెడ్పిటిసి మోటూరి వెంకటసుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబురావు, జక్క శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాస రావు, కుమ్మర రామారావు, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, గంటా సురేష్, కొల్లూరు బాబ్జి, పరస సిల్లీ బాబు, తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు మైనేని ఇందిరా, మర్రివాడ సర్పంచ్ పంపు, కడవల ఫ్రాన్సిస్, వేల్పూరు గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్,పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీతమైనేని, నరేంద్ర నాదెండ్ల సుబ్రహ్మణ్యం తదితరులు వర్లను కలిసి అభినందనలు తెలిపారు.

వర్ల కుమార్ రాజాను అభినందిస్తున్న నాయకులు

నీట్ ఫలితాల్లో శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నీట్-2024 ఫలితాల్లో విజయవాడ శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారనీ సంస్థ చైర్మన్ నరేంద్ర బాబు అన్నారు. నీట్ ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థుల అభినందన సభ గురువారం నగరంలోని ఒక హెూటల్ నందు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్ర బాబు మాట్లాడుతూ నీట్-24 ఫలితాల్లో లాంగ్ టర్మ్ బ్యాచ్ నుండి ఎస్. మల్లిఖార్జున రావు 706 మార్కులు, జి. పూజిత 705 మార్కులు, ఎన్. రోహిత్ శివసాయి 705 మార్కులు సాధించి రికార్డు సషించారు. అన్నారు .అలాగే, ఇంటర్ డైరెక్ట్ నుండి కె. సంజోగ్ నాయుడు' 711 మార్కులు, గోమేధికం నయన్ 705 మార్కులు, సరాబు శ్రీ నిఖిల్ 700 మార్కులు నాము అక్రిత్ 700 మార్కులు, ఎం. మయూఖ్ శర్మ 700 మార్కులు సాధించారని తెలిపారు. నీట్లో టాప్ మార్కులు సాధించిన ఈ విద్యార్థులందరూ టెక్నో స్కూల్స్ నుండి కానీ, ఒలింపియాడ్ స్కూల్స్ నుండి కానీ కాకుండా, కేవలం సాధారణ స్కూల్స్ లో చదివి శ్రీ గోసలైట్స్లో చేరిన సామాన్య విద్యార్థులు. అని తెలిపారు .సామాన్య విద్యార్థులను ర్యాంకర్లగా తీర్చిదిద్దడంలో శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడెమీకి మించిన వారు వేరొకరు లేరని సుస్పష్టంగా ఋజువు అయ్యింది.. అన్నారు. "నీట్ పరీక్ష ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు, తెలుగు రాష్ట్రాల్లో లాంగ్ టర్మ్ కోచింగ్ ద్వారా 700 పైబడి మార్కులు సాధించిన మొట్టమొదటి విద్యాసంస్థగా శ్రీ గోసలైట్స్ చరిత్ర సష్టించిందన్నారు. ఈ ఏడాది 700 పైన మార్కులు లాంగ్ టర్మ్ నుండి 3 విద్యార్థులు సాధించగా, ఇంటర్ డైరెక్ట్ 5 విద్యార్థులు సాధించారు. అన్నారు. మొత్తంగా 700 మార్కులు పైన 8 విద్యార్థులు సాధించారనీ,. అంతే కాకుండా. 600 పైన మార్కులు 520 మంది విద్యార్థులు సాధించారు అని పేర్కొన్నారు.. ఈ మార్కులు సాధించడంలో విజయవాడలో అందరి కంటే ఎక్కువగా శ్రీ గోసలైట్స్కి మాత్రమే సాధ్యపడింది.అని, నీట్-2024 ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిని, తల్లిదండ్రులను పేరు పేరునా అభినందించారు. అలాగే అద్భుత ఫలితాలు సాధించడానికి కషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో, ఒక్క విజయవాడ నుండి ఒకే ఒక్క బ్రాంచితో స్థాపించిన శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ తొలి. ఏడాదిలో నీట్-2021లో 724 ఫ్రీ మెడికల్ సీట్లు, నీట్-2022లో 1,013 ఫ్రీ మెడికల్ సీట్లు, నీట్-2023లో 1.237 ఫ్రీ మెడికల్ సీట్లు సాధించామని అన్నారు., నీట్-2024లో సుమారు 1, 500ం ఫ్రీ మెడికల్ సీట్లు సాధించే దిశగా ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తుందన్నారు. మారిన తరానికి అనుగుణంగా మార్పులు చేసి స్థాపించిన శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ, నీట్ కోచింగులో కొత్త కెరటంగా, నీట్ ఫలితాల్లో సంచలనంగా మారింది. అన్నారు. ప్రతి క్లాస్ రూమును డిజిటలైజ్ చేసి, స్మార్ట్ బోర్డు ద్వారా బోధన కొనసాగిస్తూ, ఇరు తెలుగు రాష్ట్రాల్లో నూరు శాతం డిజిటలైజ్ చెయ్యబడిన ఏకైక విద్యాసంస్థగా పేరుగాంచింది అని తెలిపారు. నార్త్ ఇండియన్ ఫ్యాకల్టీతో, సాధారణ విద్యార్థులను సైతం డాక్టర్లుగా తీర్చిదిద్దుతున్న సంస్థ శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ. అన్నారు. డాక్టర్లు కావాలనే లక్ష్యంతో కలలు కంటున్న సామాన్య విద్యార్థులను, అసామాన్యంగా తీర్చిదిద్ది, అద్భుత ఫలితాలు సాధిస్తూ, ఎందరో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రీ గోసలైట్స్ విద్యాసంస్థ సహకారం అందిస్తుందన్నారు.

జగన్‌కు సిబిఐ కేసులే మిగిలాయి : బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగన్‌కు 11సిబిఐ కేసులు, 11 శాసనసభ్యులు మిగిలారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్. ఎస్. బేగ్ విమర్శించారు. గురువారం పశ్చిమ నియోజకవర్గం వించిపేటలోని బేగ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ మైనార్టీలకు తాము ఏదో మేలు చేశామని చెప్పి విర్రవీగిన జగన్మోహన్ రెడ్డికి మైనార్టీలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ఇచ్చిన ఏడు నియోజకవర్గాల్లోనూ ప్రజలు ఓడించారనిఅన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రెండు జిల్లాల ప్రజలు విసుగెత్తి పోయారని, ముఖ్యంగా మంత్రులుగా చేసిన కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్ వంటి వారు అభివద్ధిని గాలికి వదిలేసి ప్రతిపక్షం నేతలను తిట్టే పనులలో నిమగ్నమవ్వడం చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో యలమంచిలి సత్యనారాయణ చౌదరికి కులమతాలకు అతీతంగా కనీవినీ ఎరుగని రీతిలో చారిత్రాత్మక విజయాన్ని ప్రజలు అందించారని అన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని చిన్నిని 2.87 లక్షల భారీ మెజారిటీతో గెలిపించి, వైకాపా ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకష్ణ, బెవర సాయిసుధాకర్, పైలా సతీష్, సందక సురేష్, అబ్దుల్ సత్తార్, మోరబోయిన రాంబాబు, భోగవల్లి నాగబాబు, దేవరకొండ చక్రవర్తి, తమ్మిన శేఖర్, మక్కెన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శామ్‌సంగ్ స్మార్ట్ మానిటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఎలక్ట్రానిక్స్ బ్రాండ్‌లో అగ్రగామిగా ఉన్న శామ్‌సంగ్ 2024 శ్రేణి ఒడిస్సీ ఒఎల్ఈడీ గేమింగ్ మానిటర్‌ను ఆవిష్కరించినట్లు శామ్‌సంగ్ స్టోర్ ఇన్‌ఛార్జి కె.వి.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ మానిటర్లు, వ్యూఫినిటీ మానిటర్‌లను సరికొత్తగా తీసుకువచ్చినట్లు తెలిపారు. కొత్త ఏఐ సామర్థ్యాలతో అన్‌లాక్ చేసే ఫీచర్లతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగారూపొందించినట్లు తెలిపారు. ఒడిస్సీ ఓఎల్ఈడీ జి6, స్మార్ట్ మానిటర్ శ్రేణి మెరుగైన వినోద ఫీచర్లతో మరింత సంతోషాన్ని అందిస్తాయన్నారు.

చంద్రబాబును సత్కరించిన బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్: తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం ఉత్తరాంధ్ర ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సత్కరించారు. టిడిపి ఘనవిజయం పట్ల ప్రజలంతా ఎంతో సంతోషంగా వున్నారని వెంకన్న తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు: ఎపి పిఏసీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ, కృష్ణా డిసిసిబి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ తొండెపు దశరథ జనార్ధన్‌ను విజయవాడలో గురువారం కలిసి తమ సమస్యలను కొత్త ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరింప చేయాలని కోరినట్లు అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురాం తెలిపారు. సుదీర్ఘకాలంగా అమలుకు నోచుకొని 36 జిన్ ను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని, 62 సంవత్సరాల పదవి విరమణ వయసును పెంపుదల చేయాలని, సహకార సంఘాలు, సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక అంశాలను ఆయన దష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు చెప్పారు. ప్రభుత్వం, మంత్రిత్వ శాఖ ఏర్పడగానే తాను దగ్గరుండి సమస్యలు పరిష్కరిస్తానని జనార్ధన్ హామీ ఇచ్చారని రఘురాం చెప్పారు.

వికలాంగులకు వీల్‌చైర్ సదుపాయం పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి కొండ కింది వైపు నుండి వచ్చే వృద్ధులు, వికలాంగ యాత్రికుల కొరకు వీల్‌చైర్ సదుపాయం కల్పిస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం కొండపై నుండి వచ్చే వారికి అంతరాయాలు అధిగమించేందుకు గురువారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్. రామరావు కొండ పైన చిన్న రాజగోపురం వద్ద ఉన్న ప్రదేశంను ఆలయ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వికలాంగ యాత్రికుల సౌకర్యార్థం అక్కడ ఉన్న మెట్ల వద్ద లిఫ్ట్ సదుపాయంను ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆలయ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

దుర్గమ్మను గన్నవరంలోని శ్రీ భువనేశ్వరి పీఠం ఉత్తరపీఠాధిపతి శ్రీ కమలానంద భారతీ స్వామిజీ గురువారం శ్రీ అమ్మవారి ఆలయంనకు విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ వేద పండితులు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటం స్వామీజీ వారికి అందజేశారు.

వెలంపల్లి ఫౌండేషన్ బోర్డుపై నల్లరంగు

దుండగుల పనికి కొనకళ్ల విద్యాధరరావు ఖండన

ప్రజాశక్తి-వన్‌టౌన్: కృష్ణానదీ తీరాన పిండ ప్రధానల సమయంలో ఎండ, వానలకు పురోహితులు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా శాశ్వత షెడ్‌ను ఏర్పాటు చేశామని, అలాంటి ఫౌండేషన్ బోర్డు పైన గుర్తు తెలియని వ్యక్తులు నల్ల రంగు పులమటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఫౌండేషన్ డైరెక్టర్ కొనకళ్ల విద్యాధరరావు అన్నారు. ఈ పని చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇవే కాక ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు , కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు గుర్తు చేశారు. తల్లిదండ్రులకు కర్మ కాండలు చేసేందుకు దేశ వ్యాప్తంగా హిందువులు కష్ణా నది తీరానికి చేరుకుంటారనీ అలాంటి ప్రదేశంలో షెడ్ నిర్మాణం చేశామని తెలిపారు. ఎవరెన్ని ఆకత్యాలు చేసిన తాము నిర్వహించే సేవా కార్యక్రమాలు ఆగవనీ స్పష్టంచేశారు. ఇలాంటి విషయాన్ని ప్రజలు కూడా తీవ్రంగా ఖండించాలనీ కోరారు. సేవా సంస్థల మీద తిరుగుబాటును ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తామని చెప్పారు. అలాగే కష్ణ నది తీరాన పిండ ప్రధానాలు చేసే ఘాట్‌లో వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన షెడ్‌పై ఉన్న నేమ్ బోర్డుపై

మాట్లాడుతున్న కొనకళ్ల విద్యాధరరావు

నల్ల రంగు పూలమటంను కష్ణా నదీ పురోహిత సంఘం సభ్యులు ఖండించారు . ఈ సందర్భంగా కష్ణానది పురోహిత సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకప్పుడు దుర్గ ఘాట్ పిండ ప్రదానాలు చేసేవాళ్లమని, ఘాట్‌లో పిండ ప్రధానాలు చేసే సమయంలో ఎండ వానలకు తీవ్ర ఇబ్బందులు పడే వాళ్ళమని చెప్పారు. ఆ ఇబ్బందులు అప్పటి శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్ దష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా శాశ్వత షెడ్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. రాజకీయ పార్టీలతో తమకు ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. సేవా కార్యక్రమాలపై ఇలాంటి ఘటలకు పాల్పడటం సరైనది కాదని వెల్లడించారు.

కొనసాగుతున్న శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. విద్యార్థులతో కథ చెప్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వినోద్‌బాబు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, చంద్రశేఖర్, సిబ్బంది శ్యామల, రమేష్, సత్యవతి పాల్గొన్నారు.

రిలయన్స్ జ్యూయలర్స్ వివాహ కలెక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రిలయన్స్ జ్యూయలర్స్‌లో వివాహం కలెక్షన్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ సీఈవో సునీల్ నాయక్ తెలిపారు. నగరంలోని రిలయన్స్ జ్యూయలర్స్‌లో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. బంగారం, వజ్రాలతో రూపొందించిన బ్రైడల్ కలెక్షన్‌లో చోకర్ నెక్లెస్, గాజులు, ఉంగరాలు, వడ్డణాలు, పొడదాటి నెక్లెస్‌లు, అరవంకీ వరకు ప్రతి ఆభరణంలో సంప్రదాయ హస్తకళలను తెలియచేసే విధంగా ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. వివాహ కలెక్షన్స్‌తో పాటు ది క్వీన్‌ఇన్‌యు అనే క్యాంపెయిన్‌ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని రిలయన్స్ జ్యువెల్స్ నందుఈవివాహం ఆభరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బంగారం, వజ్రాభరణాల విలువపై మేకింగ్ ఛార్జీలపై 20 శాతం వరకు తగ్గింపు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. అదనంగా పాత బంగారంపై 100 శాతం మార్పిడి విలువను పొందవచ్చని తెలిపారు.

చెత్త డంపింగ్ యార్డుగా ఆగిరిపల్లి రోడ్డు

రోడ్డు పక్కన చెత్త కుప్పలు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం - ఆగిరపల్లి రోడ్డును డంపింగ్ యార్డ్ చేశారు అధికారులు. మాజీ ఎమ్మెల్యే మౌఖిక ఆదేశాలతో ఈ విధంగా చేశారని స్థానికులు చెబుతున్నారు. కుప్పలుగా చెత్త పారేయంతో వానలు పడి చెత్త కుళ్లిపోయి తీవ్ర దర్ఘంధం వెదజల్లుతోంది. అగిరపల్లి రోడ్డుపై వెళ్తున్న వారు వాంతులకు గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ గొల్లనవల్లిలో చెత్త డంపింగ్‌కు స్థలం కేటాయించకుంటే పరిస్థితి మరింతదారుణంగా ఉంటుందని, డయేరియా, డెంగ్యూ వంటి రోగాల బారిన గన్నవరం, ఆగిరపల్లి రోడ్డుపై వెళ్లే మెట్ట గ్రామాల ప్రజలు వడతారని ఆందోళన చెందుతున్నారు. నిజం చెప్పాలంటే గన్నవరంలో లో ఎటు చూసినా చెత్తా, చెదారమే కనిపిస్తోంది. రైతు బజార్లో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతున్న పంచాయతీ ఈ చెత్త సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాదం లేదనే వాదనుంది. ఇక మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్ఘంధం వెదజల్లడంతోపాటు దోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. పిల్లలు అంటు రోగాల భారిన పడుతున్నారు. పారిశుద్ధం అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మురుగుతో నానా అగచాట్లు పడుతున్నారు. శ్రీనగర్ కాలనీ, గౌడపేట, కొత్తపేట, ముస్లింపేట, చింతలపేట ఏరియాల్లోని డ్రైనేజీలు చెత్తతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్డుపైకి వస్తుందని జ నాలు చెబుతున్నారు. ఇళ్లలో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో నీరంతా రంగుమాని దుర్వాసన వస్తుందని, పందులు స్వైర విహారం చేస్తున్నాయని చెప్పారు. ఆగిరపల్లి రోడ్డులో ఎక్కడపడితే అక్కడ చెత్త పారేస్తు న్నారు. కొనాయి చెరువు వద్ద చెత్తపారేస్తున్నారు. చెత్త వేయోద్దని అధికారులు చెబుతున్నా ఎవ్వరూ వట్టించుకోవడం లేదు. ఇళ్లలోని చెత్తను రెండు రోజులకోసారి పోగేస్తున్నారు. డంపింగ్ యార్డు దూరం కావడంతో ఇబ్బందులు పడుతు న్నామని అంటున్నారు. ఏదేమైనా పట్టణంలో అభివద్ధి వనులు జరగడం లేదు. పారిశుద్ధమైనా పటిష్టం చేయడం లేదని జనాలు విమ ర్శిస్తున్నారు. 24వేల జనాభా ఉన్న పట్టణంలో పారిశుద్ధంపై తగిన శ్రద్ద పెట్టకపోవడం పట్ల అందరూ నిరసన వ్యక్తంచేస్తున్నారు. వర్షా కాలంకావడంతో చెత్త, చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే రోగాలతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెత్త రిక్షాలు రిపేర్లకు గురవడంతో వాటిని తొక్కడానికి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండలం లోని కేసరపల్లి, ముస్తాబాద, బుద్ధవరం పంచాయతీల్లో చెత్త సమస్యతో జనాలు ఇబ్బందులు వడుతున్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. నిధులు లేకపోవడమే కారణమని చెబుతున్నారు. ఏదైమైనా ప్రభుత్వం నిధులపై ఆంక్షలు తొలగించి పారిశుద్ధ్య పను లు చేయడానికి వీలుగా చర్య లు చేపట్టాలని జనాలు కోరుతున్నారు. కొత్త ఎమ్మెల్యే అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారా లేదో చూడాలి.

స్నేహితుడికి సాయం చేస్తున్న దృశ్యం

చిన్ననాటి స్నేహితునికి సహాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : తమ చిన్ననాటి స్నేహితునికి పూర్వ విద్యార్థులు సహాయం చేశారు. చల్లపల్లి పడమరవైపు నివసించే నిరుపేద ఆటో డ్రైవర్ నాదెండ్ల సిద్ధేశ్వరరావు ఇటీవల పక్షవాతానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. తమ స్నేహితుని దీన స్థితి తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు ఎస్ఆర్వైఎస్పీ హైస్కూల్ 1981-82 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం సాయంత్రం సిద్ధేశ్వరరావుకు నిత్యవసర సరుకులు, బియ్యం అందచేశారు. కార్యక్రమంలో పాగోలు నాగ సీతారామారావు (ఫణి), మేకా శివనాగేశ్వరరావు, ఉప్పాల ఏడుకొండలు, మోతుకూరి ఏడు కొండలు, వక్కలగడ్డ శివప్రసాద్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

కమిషనర్ హామీతో సమ్మె విరమణ

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీలో తడి పొడి చెత్తను సేకరించే వ్యాన్ డ్రైవర్లు జీతాల సమస్యపై గత నెల 20వ తారీకు నుంచి సమ్మె బాట పట్టిన విషయం తెలిసింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌తో టిడిపి నాయకులు అనుములు ప్రభాకర్, సిఐటియు యూనియన్ నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, ఎస్కే మస్తాన్ వలి, వై సరళ. వాన్ డ్రైవర్ల కమిటీ సభ్యులు చర్చలు జరపగా జీతాలు పదో తారీకు కల్లా ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి కాంట్రాక్ట్ పద్ధతి తొలగించి డ్రైవర్లను మున్సిపా లిటీలోకి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో కార్మికులు అందరూ కూడా తమ విధులకు హాజరవడానికి ఒప్పుకున్నారు. ఈ చర్చల్లో వ్యాన్ డ్రైవర్ల సిఐటియు

అధ్యక్షులు నేరెళ్ల, వాన్ డ్రైవర్ల సిఐటియు ఉపాధ్యక్షులు నరసింహారావు, వాన్ డ్రైవర్ల సిఐటియు కార్యదర్శి నరేంద్ర. వ్యాన్ డ్రైవర్ల సిఐటియు సహాయ కార్యదర్శి నజీర్, వాన్ డ్రైవర్ల సిఐటియు కోశాధికారి సురేష్, కమిటీ నెంబర్లు నవీన్, దుర్గారావు, నవీన్, శ్రీహరి, సూరి నారాయణ, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు మంత్రి పదవి..?

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థిగా విజయం సాధించిన మండలి బుద్ధ ప్రసాదుకు మంత్రి పదవి లభిస్తుందని ఊహాగానాలు దివిసీమలో ఊపందుకున్నాయి. ఆయన జనసేన పార్టీలో ఇప్పుడు గెలిచిన వారిలో సీనియర్ గా ఉన్నారు. దానితోపాటు దివిసీమలో నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు కూడా ఎవరూ లేరు. ఆ ఖ్యాతి బుద్ధ ప్రసాద్కు మాత్రమే దక్కింది. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి రెండు దఫాలు విజయం సాధించారు. 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం 2014 ఎన్నికల్లో టిడిపి తరఫునుండి విజయం సాధించి రాష్ట్ర ఉపసభాపతిగా విధులు నిర్వహించారు. అంతేకాక తెలుగు భాషా ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా విశేషమైన కషి సలుపుతుండడంతో ఆయనకు తెలుగు సంఘాల నుండి పూర్తి మద్దతు ఉంది. తెలుగు భాష ఉద్యమ నిర్మాతగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. దీనితో అవనిగడ్డ నియోజకవర్గం నుండి సీనియర్ నాయకుడిగా ఉన్న బుద్ధ ప్రసాదును మంత్రి పదవి వరించవచ్చునని ఆశాభావం ఆయన అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో విజయం సాధించిన కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీకి నాలుగు నుండి ఐదు వరకు మంత్రి పదవులు లభించే అవకాశం ఉన్నందున తప్పకుండా బుద్ధ ప్రసాద్కు మంత్రి పదవి దక్కవచ్చునని తెలుస్తుంది. గతంలో అవనిగడ్డ నియోజకవర్గం నుండి గెలిచిన వారు మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు అనేక మంత్రి పదవులు చేశారు . అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావనంతరం ఆ పార్టీ తరపు నుండి మూడు రకాలుగా విజయం సాధించిన కీర్తిశేషులు సింహాద్రి సత్యనారాయణ రావు కూడా మంత్రి పదవులు చేశారు. ముఖ్యంగా ఆయన చేసిన దేవదాయ శాఖ పదవి ద్వారా ఆయనకు మంచి గుర్తింపు మంత్రిగా పేరు గడించారు.

అదేవిధంగా ఈసారి దేవదాయ శాఖ మంత్రిగా లేదా పశుసంవర్ధక శాఖ మంత్రిగా బుద్ధ ప్రసాద్కు అవకాశం కల్పించవచ్చునని ఊహాగానాలు ఊపొందు కున్నాయి. మొత్తం మీద బుద్ధ ప్రసాదు కు తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని నమ్మకం మాత్రం జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు విశ్వసిస్తున్నారు. అంతేకాక అవనిగడ్డ నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటివరకు 46 వేల మెజార్టీ సాధించిన నాయకుడు లేరు. గత ఎన్నికలలో సింహాద్రి రమేష్‌బాబు 20 వేల పైచిల్లుగా మెజార్టీ సాధిస్తే నియోజకవర్గంలో అదే ఎక్కువ మెజార్టీగా చెప్పుకున్నారు. కానీ ఈసారి ఎన్నికల్లో బుద్ధ ప్రసాదు దానికి డబల్ మెజార్టీ సాధించి చరిత్ర సష్టించారు. అందువల్ల బుద్ధ ప్రసాద్ కు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని దివిసీమ ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

9న కనక విజయలక్ష్మి సంస్మరణ సభ

కనక విజయలక్ష్మి (ఫైల్)

ప్రజాశక్తి-చల్లపల్లి(మొవ్వ) : కార్మిక నేత, కమ్యూనిస్టు నాయకులు రావూరి అజయ్ కుమార్ సతీమణి కనక విజయలక్ష్మి ఈనెల రెండవ తేదీ అమెరికాలో అనారోగ్య కార ణంగా ఆకస్మికంగా మృతి చెందారు. ఈనెల 9వ తేదీ మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటలకు ఆమె సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు శీలం నారాయణరావు గురువారం తెలిపారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు నాయకులు హాజరవుతున్నారని, కావున కార్యకర్తలు అభిమానులు తప్పకుండా హాజరై సంస్మరణ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వెబ్‌సైట్లో జాతీయ ఉపకారవేతన పరీక్షా ఫలితాలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన జరిగిన జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు సంబంధించిన ఫలితాలు విడుదల చేసినట్లు జిల్లా విద్యాశ్యాఖాదికారి తాహెరా సుల్తాన తెలిపారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి వెబ్సైటు https://portal. bseap.org/ APNMMSRESJUN/ frmNMMS Results.aspx లో ఫలితాలు తెలుసుకోవచ్చున్నారు. ఎంపిక అయిన విద్యార్థుల మెరిట్ కార్డులు త్వరలో సంబంధిత మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయానికి పంపుతామన్నారు. జాతీయ విద్యామంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ వారి నియమాల ప్రకారం ఎంపిక అయిన విద్యార్థులు వెంటనే ఏదయినా జాతీయ బ్యాంక్ నందు విద్యార్థి పేరున సేవింగ్స్ ఖాతా తీసుకుని, తండ్రి లేదా తల్లిని జాయింట్ చేసుకొని విద్యార్థి ఆధార్ నెంబరును మాత్రమే అకౌంటుకు సీడ్ చేయించాలన్నారు. ఎంపిక అయిన విద్యార్థుల కొరకు త్వరలో జాతీయ విద్యా . మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారి నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ www.scholarships.gov.in తెరువబడుతుందని, ఆ సమయంలో ప్రతి విద్యార్థి నమోదు చేసుకొనుటకు గానూ విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ మెరిట్ లిస్ట్ మెరిట్ కార్డులో ఉన్న విధంగానే ఆధార్ కార్డ్ లోనూ / బ్యాంకు పాస్ బుక్ లోనూ ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా ఉండేలా సిద్ధంగా ఉండాలన్నారు.

లోకేష్‌కు 'ఆళ్ల' అభినందనలు

లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల నాలుగవ తేదీన జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో రాష్ట్రంలో మంగళగిరి శాసనసభ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 91 వేల భారీ మెజార్టీ సాధించిన నేపథ్యంలో గురువారం నారా లోకేష్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు కలిసి పూల బొకె తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన బిజెపి కార్యకర్తల ఐక్యంగా కషిచేసి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును 37,628 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు.అలాగే బాపులపాడు, రంగన్నగూడెం గ్రామంలో యువగళం కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలపై కేసులు పెట్టి వైసిపి వేధించినప్పటికీ రంగన్న గూడెం గ్రామపంచాయతీలో తెలుగు దేశం పార్టీకి 383 ఓట్ల భారీ అధ్యక్షత వచ్చినట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయానికి విశేషంగా కషిచేసిన ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావును నారా లోకేష్ అభినందించారు.

కార్మికులతో మాట్లాడుతున్న నాగరాజు

ఉపాధి హామీకి నిధులు పెంచాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రాంతం వద్ద ఉపాధి కార్మికులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్లో ఉపాధి చట్టానికి నిధులు పెంచాలని కోరారు. అలాగే 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రూ.600 కనీస వేతనం చేసే విధంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కిషోర్ పాల్గొన్నారు.

సౌమ్యకు వెల్లువెత్తిన ప్రజాభిమానం

ప్రజాశక్తి-నందిగామ: ఐదేళ్ల జగన్‌తో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో తిరుగుబాటు చేసి కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఘనవిజయాన్ని ఇచ్చారని నందిగామ నుంచి విజయం సాధించిన తంగిరాల సౌమ్య అన్నారు. కూటమి నందిగామ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన తంగిరాల సౌమ్యకు నియోజకవర్గ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం తెల్లవారుజాము నుంచే అభిమానులు సౌమ్య శుభాకాంక్షలు తెలపడానికి పోటెత్తారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ శాఖల ఉద్యోగులు సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమె టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లారు.

జాతీయస్థాయి పోటీలకు అజయ్ ఎంపిక

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్న కుంభ అజయ్ 11వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. దీనితో ఈ నెల 16 నుంచి 21 వరకు పంజా బ్ లో జరుగునున్న జాతీయ పవర్ లిఫ్టింగ్ జూనియర్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలకు అజయ్ ఎంపిక అయ్యాడని చెప్పారు. చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వర రావు, కార్యదర్శి శ్రీ ఊటుకూరు సుబ్రహ్మ ణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, కోశాధికారి ముత్యాల కిషోర్‌బాబు విద్యార్థిని అభినందించారు.

నాదెండ్లకు అభినందనలు

ప్రజాశక్తి-భవానీపురం: శాసనసభ ఎన్నికలలో విజయఢంకా మోగించిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని విజయవాడ 42వ డివిజన్ జనసేన నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష సురేష్‌లు మనోహర్‌కు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం గురువారం 40వ రోజుకు చేరింది. విద్యార్థులకు డ్యాన్స్, డ్రాయింగ్, క్రాఫ్ట్, యోగాసనాలు నేర్పించారు. అనంతరం చెస్, మ్యూజికల్ ఛైర్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పాల్గొన్నారు.

సౌమ్యకు నందిగామ సమస్యలు స్వాగతం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ శాసనసభ్యురాలిగా ఎన్నికైన తంగిరాల సౌమ్యకు నియోజకవర్గంలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇప్పటి వరకు పట్టణ పరిధిలోని రైతు బజార్ వెనుక రూ.45 లక్షలతో నిర్మించిన ఫ్రూట్స్ మార్కెట్ షాపులు నిరూపయోగంగా ఉన్నాయి. వీటిని ఎలా సద్వినియోగం చేస్తారో చూడాలి. అలాగే తను గత శాసన సభ్యురాలుగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని మంచినీటి సమస్య పరిష్కారానికి కషి తెచ్చిన నిధులు నేటికీ వినియోగం లోకి రాకపోగా అధికారులు విచ్చలవిడిగా చేపట్టిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. అలాగే నందిగామ గాంధీ సెంటర్ అభివద్ధి పేరుతో విగ్రహాల అంశం కోర్టు పరిధిలో ఉంది. మరీ ఇప్పుడు అక్కడ విగ్రహాల ఏర్పాటు పై ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వందపడకల ఆసుపత్రి శంఖుస్థాపన చేసి ఉంది. దాని నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో. నందిగామ, చందర్లపాడు మండలాల రైతులకు వ్యవసాయ భూములకు నీరు అందించే వేదాద్రి ఎత్తిపోతల పథకం ప్రస్తుతం నిరుపయోగంగా పడిఉంది. దానిపై ఎలా స్పందిస్తారో. అలాగే గత ఐదు సంవత్సరాలలో రైతులకు సంబంధించిన ఎన్ఎస్పీ కాలువలు పనులు జరిగాక పంట పోలాలకు సాగునీటి సమస్యలు ఉన్నాయి. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో. అలాగే ముఖ్యంగా నియోజకవర్గంలో డొంక రోడ్లు నుంచి ప్రధాన రోడ్లు దారుణంగా ఉన్నాయి. వీటికి పెద్ద ఎత్తున నిధులు అవసరం ఉంది. వీటి నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో. అలాగే పట్టణ పరిధిలో నేటికీ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. నిర్మాణం చేపట్టిన పనులలో భారీ అవినీతి జరిగిందని విమర్శించారు. దీనికి పై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో. అలాగే నందిగామ పట్టణ పరిధిలోని అనేక చోట్ల ప్రభుత్వ భూములను కబ్జా దారులు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్మి సోమ్ము చేసుకున్నారనే

ఆరోపణలు ఉన్నాయి, అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలు ప్రజలను మభ్యపెట్టి అమ్మి సోమ్ము చేసుకున్నట్లు, అధికారులు చర్యలు శూన్యంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో. అలాగే పోలీసులు తనపై అనవసరంగా లేనిపోని కేసులు నమోదు చేశారు. ఈ అధికారులపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో. పల్లగిరి, రాఘవ పురం కొండలు మట్టి అక్రమ రవాణా పై గత మైనింగ్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో ఇంకా అనేక రకాల సమస్యలు ఆమెకు స్వాగతం పలుకుతున్నాయి. ఆమె వీటిని ఎలా పరిష్కారిస్తారో అని నందిగామ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

10, 11 తేదీల్లో దేవాలయ భూములకు బహిరంగ వేలం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలంలో పలు దేవాలయాల భూములకు టెండర్ కం కౌలు బహిరంగ వేలం పాట కార్యక్రమంనిర్వహించనున్నట్లు ఆలయాల గ్రూప్‌ఈఓ గంగాధర్ తెలిపారు. పెద్దవరం పంచాయతీ పరిధిలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి చెందిన 12.60 ఎకరాలు, చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన 14.22 ఎకరాలు, సీతారామయ స్వామి ఆలయానికి చెందిన 14.13 ఎకరాల భూమికి చెరువుకొమ్ముపాలెం పంచాయితీ సత్రం ఆవరణలో ఈ నెల 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు భూములకు టెండర్ కం బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర తెలిపారు. రాఘవాపురం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారికి చెందిన 12.76 ఎకరాల భూములకు కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో గంగాధర్ తెలిపారు. 12వ తేదీన తేదీ ఉదయం 10 గంటలకు నందిగామ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి చెందిన 25.53 ఎకరాల భూములకు, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబారుపేట మునేటి తీరాన గల ఓంకారేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో స్వామివారికి చెందిన 6.97 ఎకరాల భూములకు కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఆయా గ్రామాల ఆలయాల్లో జరిగే భూముల కౌలు బహిరంగ వేలం పాటలో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని ఆలయాల ఈఓ గంగాధర్ తెలిపారు.

టిడిపి శ్రేణుల పాదయాత్ర

ప్రజాశక్తి-నందిగామ: టిడిపి అభ్యర్థులు తంగిరాల సౌమ్య, కేశినేని శివనాథ్, ఎన్‌డిఎ అభ్యర్థుల విజయాన్ని పురస్కరించుకుని రైతుపేట టిడిపి కార్యాలయం నుంచి పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ శ్రీ గోపయ్య స్వామి వార్ల దేవస్థానము వరకు టిడిపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వరరావు ,కనగాల సోంబాబు,బోయపాటి రమేష్ ,కొర్లగుంట నరేష్ బాబు , యలమందల రామారావు పెరుమాళ్ళ వెంకటేశ్వర రావు, దాములూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విజయవాడ విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

2023-24 సంవత్సరానికి గాను ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో విజయవాడకు చెందిన ముగ్గురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారనీ సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కెన్నెడీ హైస్కూల్ నుండి 2వ తరగతికి చెందిన నస్రీన్ షేక్, దేవర్ష ఎ, అయాన్ ఖాన్ పటాన్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో రెండవ ర్యాంక్ సాధించి రజత పతకం, మెరిట్ సర్టిఫికేట్ సంపాదించారనీ అన్నారు.. ఈ సంవత్సరం ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్‌లో విజయవాడ నుండి 17,761 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్. సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్, వికాస్ టెక్నో స్కూల్ సహా విజయవాడకు చెందిన ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయని అన్నారు.

చెరకు రసం పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ

సత్య వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత చెరుకు రసం పంపిణీ 1200 మందికి కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు మజ్జిగ వితరణ కార్యక్రమం జరుగుతుంది. ప్రతిరోజు 30 నుంచి 40 కూలింగ్ క్యాన్లు బాటసారులకు మంచినీళ్ల వితరణ కార్యక్రమం జరుగుతుంది. సత్య వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల వికలాంగులకు ఉచిత బియ్యం అందజేస్తారు. ఎండాకాలం మూడు నెలలు చలివేంద్రం, మజ్జిగ, కూలింగ్ వాటర్ వితరణ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం తెలిపారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరువూరు

మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి షేక్ నాగుల్ మీరా ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న తిరువూరు శాసన సభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు విద్యార్థికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.పది వేలు గురువారం అందించారు. విద్యార్థి భవిష్యత్తులో చదువుకోవడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. విద్యార్థి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సచివాలయ ఉద్యోగిపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-వీరులపాడు: మండల పరిధిలోని చెన్నారావుపాలెం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న షేక్ జుబేదాపై అదే గ్రామానికి చెందిన విజయరావు గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. గురువారం మధ్యాహ్నం సచివాలయ సిబ్బంది భోజనం చేస్తున్న సమయంలో కార్యాలయంలోకి పెద్దగా కేకలు వేసుకుంటూ వచ్చి జగన్ ఓడిపోవడానికి ఉద్యోగస్తులే కారణమంటూ జుబేదాపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో గొడ్డలి తిరగబడటంతో ప్రాణాపాయం తప్పింది. గ్రామస్తులు అడ్డుపడి పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకుని విజయరావును అదుపులోకి తీసుకున్నారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ వేలాన్ని ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: బిఎస్ఎన్ఎల్ స్థలాన్ని బహిరంగ వేలం తక్షణమే ఆపాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన పోస్టల్ ఆఫీసు ను బిఎస్ఎన్ఎల్ స్థలం లో నిర్మించాలని సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి యం మహేష్ బిఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నూతన టిడిపి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వం తో, బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం తో చర్చలు జరిపి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బిఎస్ఎన్ఎల్ కొండపల్లి స్థలం తక్షణమే బహిరంగ వేలం ప్రకటన నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

డ్రైనేజీ పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నియోజకవర్గం నుంచి గెలుపొందిన కొలికిపూడి శ్రీనివాసరావు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా తిరువూరు పట్టణంలో అస్త వ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అయాప్రాంతాలకు కార్యకర్తలతో కలిసి వెళ్తున్నారు. గురువారం ఉదయం ఆయన 1, 2 వార్డుల్లో పర్యటించి డ్రైనేజీను పరిశీలించారు. ఎగు ప్రాంతాలనుండి వచ్చే వర్షపు నీటితో పాటు మురుగనీరు వెళ్లే అవకాశం లేక దుర్వాసన వెదజలుతూ దోమలకు నిలయంగా మారాయని ప్రజలు ఆయన దష్టికి తీసుకొచ్చారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ప్రధాన

రహదారిలో డ్రైనేజీల్లో నీరు వెళ్లే అవకాశం లేకపోవడంతో వ్యాపారంతో చర్చించారు. తప్పకుండా పట్నంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
శుక్రవారం 7 జూన్ 2024

పంట నష్టపరిహారంలో అవకతవకలు

- రూ.35 లక్షలు హంఫట్
- రికవరీ జరిగింది ఆరు లక్షల రూపాయలే
- ముగ్గురు అధికారులపై సస్పెన్షన్..?

ప్రజాశక్తి-పెడన : అధికారుల సమన్వయ లోపం కారణంగా లక్షలాది రూపాయలు ప్రభుత్వ సొమ్ము లూటీ పడింది. రైతుల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేశారు. దీంతో 36 లక్షలు గోల్మాల్ జరిగిందని విచారణ తేలింది. దీంతో విఏఓ (గ్రామ వ్యవసాయ అధికారి), వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి), అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారుల పై చట్టరీత్య చర్యలు తీసుకున్నందుకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఫలితంగా మరో రెండు మూడు రోజుల్లో ఉద్యోగులకు అధికారికంగా చర్యలు తీసుకున్నట్లు ప్రకటించనున్నారు. వివరాల్లోకెళితే మండల పరిధిలోని బల్లి పర్రు పంచాయతీలో సింగరాయపాలెం గ్రామానికి చెందిన రైతులకు పంట నష్టపరిహారంలో అవకతవకలు జరిగాయి. గతేడాది డిసెంబర్ నెలలో కురిసిన మించింగ్ తుఫాను కారణంగా పంట కోల్పోయిన రైతులు, అలాగే బినామీ పేర్లతో వేరే రైతులకు పంట నష్టం జాబితా, ఈ క్రాప్ లో నమోదు చేశారు. దాదాపు 38 మంది నకిలీ రైతులు పేర్లు జాబితాలో జత చేశారు. దీంతో వారి వారి ఖాతాల్లో గత వారం రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంట నష్టపరిహారం రూ.36 లక్షల వరకు జమయ్యాయి. విషయం తెలుసుకున్న అర్హులైన మరి కొంతమంది రైతులు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన వ్యవసాయ శాఖ విచారణకు గత నాలుగు రోజుల క్రితం విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఇప్పటికే క్రింది స్థాయి అధికారులు పరిశీలించి వీటిల్లో 36 లక్షల వరకు ప్రభుత్వ సొమ్ము అనర్హుల ఖాతాల్లో జమ్మకానున్నట్లు గుర్తించారు. ఇప్పటికే 20 లక్షలు పైగా ఎకౌంట్లో పడిన సొమ్మును నకిలీ రైతులు ఉపసంహరణ చేసేసుకున్నారు. దీంతో అధికారులు రైతుల దగ్గరకు వెళ్లి ప్రభుత్వ సొమ్ము ఆరు లక్షల వరకు రికవరీ చేసినట్లు సమాచారం.

మండల వ్యవసాయ శాఖ కార్యాలయం

అంతేకాకుండా మరో ఐదు లక్షలు త్వరలోనే రికవరీ చేస్తామని చెబుతున్నారు.

ముగ్గురు అధికారులపై సస్పెన్షన్.....!

ఈ అక్రమాలకు పాల్పడిన విఏవో (గ్రామ వ్యవసాయ శాఖ అధికారి) అలాగే వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి) అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారులపై ఉన్నతాధికారులు చట్టరీత్య చర్యలు తీసుకున్నట్లు సమాచారం. మరో రెండు మూడు రోజుల్లో వీరికి సస్పెన్షన్ పత్రాలు ఇవ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామస్థాయిలో అకాల వర్షాలు కారణంగా గ్రామాల్లోని పొలాల్లోకి వెళ్లి విఏఓ, వీఆర్వోలు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది. వీటిని సంబంధిత సర్వే నంబర్లు భూ యజమానులు పేర్లు నమోదు చేసుకుని అనంతరం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలి. ఈ నివేదికను మండల వ్యవసాయ అధికారికి పంపాల్సి ఉంది. ఆయన పరిశీలించిన అనంతరం ఆయా గ్రామాల్లోని ఐదు నుంచి 10 శాతం ఆయా గ్రామాల్లోని రైతులతో చర్చించి, అనంతరం ఈ నివేదికలను తాసిల్దార్ కార్యాలయానికి పంపాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ ఎక్కడ కూడా అమలు కాకపోవడమే కారణంగా తెలుస్తోంది. దీనిపై మండల వ్యవసాయ శాఖ అధికారి జివి శ్రీనివాసరావు వివరణ కోరగా ఇప్పటికే ఆయా గ్రామాల విచారించి నివేదికను ఉన్నతాధికారులు పంపామన్నారు. అంతే కాకుండా ఆరు లక్షల వరకు రికవరీ చేశామని చెప్పారు. మరో ఐదు లక్షలు త్వరలోనే రికవరీ చేస్తామని, ప్రభుత్వం నుంచి మరో 10 లక్షలు ఆయా రైతుల అకౌంట్లో జమ కావలసి ఉండగా నిలుపుదల చేసామని చెప్పారు.

ఘనంగా ఆరాధన మహోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 30వ వార్డులోని శీ ప్రణవాశ్రమంలో ప్రణవా నంద స్వామి వారి 55వ ఆరాధన మహొాత్సవం గురువారం ఘనంగా నిర్వహిం చారు. ప్రణవాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ స్థైర్యానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదగా స్వామివారికి అభిషేకాలు, అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం భక్తులు, మేనేజరు రామదేని వేణుబాబు. సభ్యులు చోడవరం శ్రీనివాస్, వీర్లంక సూరిబాబు, అమ్మిరెడ్డి శివయ్య, కోట శ్రీనివాస్ శర్మ, నల్లారి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వద్దు : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వద్దని గుడివాడ ఎమ్మెల్యేగా ఎన్నికైన వెనిగండ్ల రాము అన్నారు. నియోజవర్గ పరిధిలోని పోలీస్ అధికారులతో గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ గురువారం టిడిపి కార్యాలయంలో వెనిగండ్ల రాముకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడివాడలో గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టాలని, గంజాయి రహిత గుడివాడ కోసం తాను ఎంతవరకైనా వెళ్తానన్నారు. గుడివాడలో అరాచకాలకు స్వస్తి పలికి ప్రజలకు మంచి చేయడంలో అందరం కలిసి పనిచేద్దామన్నారు. టిడిపి పాలనలో పోలీసులు స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేసే కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. సిఐలు శ్రీనివాస్, ఏసుబాబు, సత్యనారాయణ, నియోజకవర్గ పరిధిలోని గుడివాడ వన్ టౌన్, టూ టౌన్,

వెనిగండ్లతో పోలీసు అధికారులు

రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పలువురు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలతో రాముకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా : కాగిత


వేదవ్యాస్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి- పెడన : నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో కషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ విజయం అంకితమన్నారు. ఈ ఐదేళ్లలో చంద్రబాబునాయుడు సహకారంతో నియోజవర్గంలోని తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కషి చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ, అభివద్ధి పథకాలు పూర్తిస్థాయిలో అమలుపరిచేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం లోని వ్యవసాయంపై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు. దీనివలన కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉపాధి దొరుకుతుందన్నారు. అంతేకాకుండా సముద్ర తీర ప్రాంతాలైన కత్తివెన్ను, బంటుమిల్లి మండలాలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తామన్నారు. మున్సిపాలిటీలోని పలు సమస్యలు ఇప్పటికే తిష్ట వేసి కూర్చున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. నియోజవర్గంలోని ప్రజలు ఏదైనా సమస్యలుంటే కార్యాలయంలో ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని ఆయన చెప్పారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

విద్వేష రాజకీయాలకు చెంపపెట్టు : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో విద్వేష, విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు.ప్రజలు ఎంతో విజ్ఞతగా ఆలోచించి కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో వైసిపికి గొప్ప గుణపాఠం చెప్పారన్నారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అరండల్‌పేట లోని సంస్థ కార్యాల యంలో వివికె సురేష్ అధ్యక్షతన నిర్వహిం చిన ఎన్నికల విశ్లేషణ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ టిడిపి నాయ కత్వంలోని కూటమి అపూర్వ విజయం సాధించిందన్నారు. వైసిపి ప్రభుత్వ అహంకార, నిరంకుశ విధానాలకు ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. జగన్ నిరంకుశ పాలనను, కక్షసాధింపు రాజకీ యాలను జనం హర్షించలేదని చెప్పారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఇతర ప్రజావ్యతిరేక విధా నాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిందన్నారు. వివిధ రూపాల్లో ప్రజ లపై పెనుభారాలు మోపటం, రాజధానిపై యూటర్న్ తీసుకోవటం వంటివి జనాగ్రహానికి గురి చేశాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, టీచర్లు అందరూ జగన్ విధానాలను నిరశిం చారని తెలిపారు. బిజెపి మతోన్మాద, విద్వేష రాజకీయాలను ఎది రించే నైతిక బలాన్ని ఇండియా కూటమికి దేశ ప్రజలు అందిం చార న్నారు. కార్యక్రమంలో విశ్లేషకులు బి.మల్లిఖా ర్జునరావు, రైతు నాయకులు డాక్టర్ కొల్లా రాజ మోహన్, జొన్నలగడ్డ రామారావు పాల్గొన్నారు.

సూర్యోదయం టెలీఫిలిం షూటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : విద్య నేర్పడం ద్వారా అజ్ఞాన తిమిరాల నుండి విజ్ఞాన లోకాలలో విహరించేందుకు తన టెలిఫిలిమ్స్ ద్వారా చాటి చెబుతున్నట్లు టెలిఫిలిమ్స్ కథా రచయిత, నిర్మాత, దర్శకుడు గన్నె నాగ వాసుదేవరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏటి అగ్రహారం రామిరెడ్డి నగర్‌లోని తన నివాసంలో విద్య ప్రాధాన్యతను తెలియజెప్పే 'సూర్యోదయం' టెలిఫిలిం షూటింగ్ ప్రారంభించారు. విశ్వసంకీర్తన ఆచార్య తుర్లపాటి, శంభయాచార్య, జి.వెంకటేశ్వరరావు తొలి ముహూర్తపు షాటును క్లాప్ కొట్టి ప్రారంభించారు. దర్శక, నిర్మాత జి.ఎన్ వాసుదేవరావు మాట్లాడుతూ జడ్పీ డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా ఉంటూనే తన విద్యార్థుల చేత అనేక సామాజిక ప్రయోజత కార్యక్రమాలు ధైర్యంగా పాటలు పాడటం, నటించడం నేర్పించానన్నారు. పదవీ విరమణ అనంతరం తన పూర్వ విద్యార్థులకు నటనను నేర్పించి ప్రోత్సహిస్తూ వారి చేత పదికిపైగా షార్ట్ ఫిలిమ్స్ నిర్మించి 'నేషన్ బిల్డర్' అవార్డు అందుకున్నట్లు చెప్పారు. చిత్రంలో వి.హనుమం తరావు, కె.మమత, సుకన్య, ఎన్.సత్యనారాయణచారి, పి.హరినాథ్ బాబు, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు తదితరులు

అక్రమార్కులకు ఆటవిడుపుగా శివాలయం భూములు

శివాలయం భూముల్లో వెలసిన అక్రమ కట్టడాలు

ప్రజాశక్తి-నందిగామ
నందిగామ శివాలయం భూములు అంటే అక్రమార్కులకు ఆటవిడుపుగా తయారైంది. పట్టణ నడిబొడ్డున చందర్లపాడు బస్టాండ్ వద్ద పారువేట మండపం పక్కా శివాలయానికి చెందిన 8 సెంట్లు విలువైన భూమి ఉంది. శివరాత్రి సందర్భంగా శివ కళ్యాణం అనంతరం దేవదేవేరులు రథం పై ఇక్కడ వరకు వచ్చి కార్యక్రమాల అనంతరం తిరిగి శివాలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద ఎత్తున యాత్రికులు పాల్గొంటారు. ఇలాంటి స్థలాన్ని కాపాడవలసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆదాయం పేరుతో లీజుకు ఇచ్చారు. ఈ సందర్భంగా లీజు దారుడు తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలి. అలాగే సబ్ లీజుకు ఇవ్వకూడదు అనేవి ప్రధాన నిబంధనలు. వీటిని తుంగలో తొక్కిన లీజు దారుడు పెద్ద ఎత్తున శాశ్వత నిర్మాణాలు చేశారు. ఈ వ్యవహారంపై అప్పట్లో పెద్ద ఎత్తున మీడియాలో వార్తలు రావడంపై స్పందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే లీజు దారుడుపై చర్యలకు ఉపక్రమించారు. కట్టడం నిలిచిపోయిందని. ఈ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా లీజు రద్దు చేయవలసి ఉండగా ఎమైందో ఏమో కానీ తిరిగి ఆరు నెలల తిరగకుండానే అదే లీజు దారుడు కి అనుమతులు మంజూరు కావడం వెనుక పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ కాంప్లెక్స్ నందిగామ రామలింగేశ్వర స్వామి కాంప్లెక్స్ గా నామకరణం చేశామని, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ రామలింగేశ్వర స్వామి పేరు మీదనే ఉంటుంది. 11 సంవత్సరాల అనంతరం లీజు దారుడు పూర్తి కట్టడాని రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ఎలాంటి కాంపెన్సేషన్ లేకుండానే తిరిగి అప్ప చెప్తారని దేవాదాయ శాఖ అధికారులు తెలియపరిచారు. అయితే లీజు దారుడు ఈ 11 సంవత్సరాల్లో తన వ్యాపారాలకి తప్ప షాపులను లీజుకు ఇవ్వకూడదని, అలా చేస్తే దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారము కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అయితే నేడు ఈ నిబంధనకు విరుద్ధంగా ఇదే కాంప్లెక్స్ పేరు శ్రీ రామలింగేశ్వర స్వామి పేరు లేకుండానే ల్లీజ్ దారుడు షాపులను లీజుకి ఇచ్చారు. ఈ కాంప్లెక్స్ లో ఇప్పటికే బేకరీ మరియు సెల్ఫోన్ షాపు, కూల్ డ్రింక్ అండ్ జ్యూస్ షాపు లను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు లీజ్ తీసుకుని నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా నందిగామ శివాలయం అధికారులు, జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిబంధన అధికరించి షాపులను అద్దెకిచ్చిన లీజు దారుడు పై చర్యలు తీసుకోవాలని నందిగామ పట్టణ ప్రజలు, రామలింగేశ్వర స్వామి యాత్రికులు కోరుతున్నారు.

రామలింగేశ్వర స్వామి భూమి అక్రమ కట్టడం నిబంధనలకు వ్యతిరేకంగా కట్టడం, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొంతమంది దళారులు రంగంలోకి దిగి లీజు దారుడు కి మద్దతుగా తన పలుకుబడితో అధికారులను మచ్చిక చేసుకుని మధ్యవర్తిత్వం ద్వారా తిరిగి అనుమతులు తెచ్చి తాను భారీగా సొమ్ము గుంజినట్లు పట్టణ వ్యాప్తంగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రావడంతో ఇదే వ్యక్తి నందిగామ రైతు బజార్ కు గంతలో కొన్నేళ్లుగా ఇక్కడే తిష్ట వేసి ప్రస్తుతం కంచికచర్ల రైతు బజార్ లో పనిచేస్తున్న అధికారిని బదిలీపై తీసుకుని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

చంద్రబాబును కలిసిన రఘురాం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో గురువారం ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక పార్లమెంట్ స్థానం, ఏడు నియోజకవర్గాలు భారీ మెజార్టీతో గెలవడం పట్ల నారా చంద్రబాబు నాయుడు రఘురామ్‌ను అభినందించారు. అలాగే జగ్గయ్యపేట శాసనసభ్యులుగా ఎన్నికైన శ్రీరామ్ రాజగోపాల్ బుధవారం రాత్రి నెట్టెం రఘురామ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్చటానికి విద్యార్థులు కృషి ఎంతో అవసరమని ఎస్ఎ-ఎస్ఆర్ జడ్పీహెచ్ స్కూల్ చిలుకూరివారిగూడెం స్కూల్ అసిస్టెంట్ డివిఎస్ శివ వరప్రసాద్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మన విశ్వంలో మనం నివసించే గ్రహం భూమి అని భూమిని ఏ విధంగా పరిరక్షించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే జూన్ 2024 టర్మ్ ఎండ్ పరీక్షలు ఈ నెల 7 నుండి జులై 15వ తేదీ వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డా. డిఆర్ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో ఆరు పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, మరియు అనంతపురంలలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్‌ను ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉంచబడ్డాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్‌ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు తమతమ అధ్యయన కేంద్రాలను థియరీ పరీక్షల అనంతరం సంప్రదించాలని డా. డి. ఆర్. శర్మ పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

తాతయ్యకు అభినందనలు

ప్రజాశక్తి-వత్సవాయి: జగ్గయ్యపేట కూటమి అభ్యర్థిగా గెలుపొందిన శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)ను కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి బొగ్గవరపు వెంకట రాజారావు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు పోలా పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బైక్ రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని చిల్లకల్లు గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ బీటెక్ చదువుతున్న ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీనివాస్ తన తోటి విద్యార్థి సలీంతో కలిసి బైక్ పై జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వెళ్తున్నాడు. చిల్లకల్లు గ్రామ సమీపంలో రాంకో క్వార్టర్స్ వద్ద బైక్ డివైడర్‌ని ఢీకొట్టడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: పవర్ లిఫ్టింగ్ పోటీలలో మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29 నుండి 31 వరకు మంగళగిరిలో 11వ రాష్ట్ర సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ (మెన్, ఉమెన్) విభాగాలలో ఎక్విప్డ్ ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఫిట్ జోన్ మంగళగిరి మెంబెర్స్ వారి ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 120 కేటగిరి సబ్ జూనియర్ విభాగంలో యల్‌బిఆర్‌సిఈ మొదటి సంవత్సరం ఈఈఈ విద్యార్థి డి.రామ్‌కుమార్ 380 కిలోల బరువు ఎత్తి గోల్డ్ సిల్వర్ మెడల్స్‌ను గెలుపొందాడు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థిని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా. రాజ్‌కుమార్, ట్రైనింగ్ ఇచ్చిన జిమ్ కోచ్ .బి.నటరాజ్‌లను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్‌రెడ్డి లభినందించారు.

ఇక జగన్‌కు జైలు జీవితమే : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్
జగన్ ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిందేనని, జగన్ జీవితం జైలుకేనని, తమ నాయకుడు చంద్రబాబుపై, ఆయన కుటుంబంపై తప్పుడు విమర్శలు చేసినవారిని వదిలే ప్రసక్తేలేదని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతు జగన్ మూడు జన్మలెత్తినా సరే తరగని శిక్షలు పడతాయన్నారు. ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుంచి టీడీపీపై పెట్రేగిపోయిన వైసీపీ నాయకులను వాళ్ల నియోజకవర్గాలలో వాళ్ల కార్యకర్తలే తరిమికొట్టారని అన్నారు. చంద్రబాబు కుటుంబం రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో బీసీలంతా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారని, జగన్ బీసీల వ్యతిరేకి అని బుద్దా వెంకన్న అన్నారు. త్వరలోనే సజ్జల రామకృష్ణారెడ్డి కూడా జైలుకు వెళ్తాడన్నారు.

నీట్‌లో కెబిఎన్ షైన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కాకరపర్తి భావనారాయణ కళాశాల షైన్ విభాగం విద్యార్థులు ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభను చూపారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణరావు మాట్లాడుతూ నీట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఐదుగురుకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులను పొందారని పేర్కొన్నారు. 97.6 శాతంతో శివాన్షా ఎంబీబీఎస్ సీటుకు, 493 మార్కులతో జీ భారతి. 440 మార్కులతో ఈ వెంకటేశ్వరరావులు బీడీఎస్ సీట్లును సాధించే అవకాశముందని పేర్కొన్నారు. అదేవిధంగా షేక్ ఆస్మా, ఎం సాయిస్రవంతిలు బీఏఎంఎస్‌లు సీట్లు సాధించే అవకాశముందని పేర్కొన్నారు. చాలా తక్కువ మంది విద్యార్థులతో తమ కళాశాల అద్భుతమైన మార్కులను తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశా కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ నరేంద్రకుమార్, మోహన్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులతో కెబిఎన్ కళాశాల సెక్రటరీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నారాయణరావు

తిరుమలగిరికి తాతయ్య సతీమణి పాదయాత్ర

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన సందర్భంగా, కుటమి పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట మ్మెల్యేగా శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గెలుపొందిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ వద్ద గల వినాయకుని గుడి వద్ద నుండి తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి పాదయాత్ర చేపట్టారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దాపురం-జమలాపురం పాదయాత్ర

ప్రజాశక్తి-వీరులపాడు: ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో పాటు, ఎమ్మెల్యేలుగా తంగిరాల సౌమ్య, వసంత వెంకటకృష్ణప్రసాద్ విజయం సాధించిన సందర్భంగా జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదన్‌రావు, జిల్లా తెలుగు యువత నాయకుడు నిమ్మల రాజేంద్ర, డిఎంఆర్ పౌల్ట్రీ అధినేత దాములూరి చక్రపాణి ఆధ్వర్యంలో పెద్దాపురం ఆంజనేయ స్వామి ఆలయం నుండి తెలంగాణ రాష్ట్రం ఎర్రుపాలెం మండలం జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు, నాయకులు గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టారని అందుకు అనుగుణంగా పాలన ఉంటుందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.